




# భారీ వర్షాల్లో అప్రమత్తంగా ఉండాలి

## తహసిల్దార్ సమీర్ అహ్మద్




కోహెడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) కోహెడ మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎండి సమీర్ అహ్మద్ ఖాన్ సూచించారు. అవసరం అయితే తప్ప బయటకు వెళ్లవద్దని, రైతులు పొలాల వద్దకు వెళ్లినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకరాదని, వాగులు, వంకలు, చెరువుల వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట ఎవ్వరూ వెళ్లరాదని హెచ్చరించారు. వర్షపు నీటి వల్ల వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున పరిమిత వేగంతో నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, కాలువల వద్ద సెల్ఫీలు తీయడం, ఈత కొట్టడం మానుకోవాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో, చెట్ల కింద వర్షం సమయంలో ఉండరాదని, పిడుగుపాటుకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. చేపలు పట్టడం, పశువులను మేపడం వంటి పనులకు కూడా బయటకు వెళ్లరాదని సూచించారు. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మండల రెవెన్యూ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, తహసిల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ప్రజలు కంట్రోల్ రూమ్‌కి సమాచారం అందించాలని ఆయన కోరారు.

# రక్త మోడీనా జాతీయ రహదారి



- ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ టి సి డ్రైవర్లు
- ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
- ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం,
- ఇద్దరికి తీవ్ర గాయాలు
- తరచు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని జాతీయ రహదారి యాజమాన్యం

# అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్ర

**సిద్దిపేట జిల్లా కల్లుగీత కార్మిక సంఘం**

**హక్కులకై పోరాడుదాం.**

**కెజికేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్**




**చేర్యాల ఆగస్టు13(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణంలో ఈనెల 2 తేదీ నుండి 18 వ తేది వరకు కొనసాగుతున్న అమరుల యాదిలో సామాజిక చైతన్య యాత్రలో భాగంగా ఈరోజు చేర్యాల పట్టణం లో చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు,దకెజికెఎస్ నాయకులు,పచ్చిమడ్ల సిద్దిరాములు గౌడ్ ఆధ్వర్యంలో అమరుల యాదిలో చైతన్య యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ గాంధీ సర్కిల్ నుండి ప్రారంభమై చు చనకోట క్రాస్ రోడ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీ ముగిసింది. ర్యాలీ ముగిసిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కెజికేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్,చేర్యాల పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు పచ్చిమడ్ల సిద్దిరాములు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గీత కార్మికులు తమ హక్కుల కోసం పోరాడి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ,కల్లు గీత కార్మిక సంఘంలో ఉంటూ హక్కుల కోసం పోరాటం చేసిన చేర్యాల పట్టణానికి చెందిన కల్లు గీత అమరవీరులు అంబటి సత్యనారాయణ, గుడాల చంద్రయ్య, మేరిండ్ల శ్రీనివాస్ తదితర నాయకులకు నివాళర్పించారు.వారి చేసిన కృషి మరువలేనిదని,అలాగే హక్కుల కోసం పోరాటం చేసి అమరులైన వారందరికీ జోహార్లు తెలుపుతూ, రాష్ట్ర నాయకులు బొమ్మగాని ధర్మభిక్షం,తొట్ల మల్సూర్, బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య కార్మికునికే హక్కు ఉండేవిధంగా,ఎక్స్ గ్రేషియా,పెన్షన్ తదితర సదుపాయాలు సాధించుకున్నట్లు వివరించారు.కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్, కోక్-కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ రూ.4 వేలకు,ఎక్స్ గ్రేషియా రూ.10లక్షలకు పెంచాలని,సొసైటీకి 5 ఎకరాల భూమి ఇచ్చి అందులో తాటి, ఈత, కజ్జూర చెట్లు నాటి నీటి వసతి కల్పించాలని. జనగామ జిల్లాకు పాపన్న పేరు పెట్టాలన్నారు. చేర్యాల పట్టణం, చేర్యాల రూరల్ మద్దూరు ,కొమురవెల్లి, దుల్మిట్ట మండలాలలో వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్లు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ బైక్ ర్యాలీ లో కెజికేఎస్ పట్టణ నాయకులు పచ్చిమడ్ల వెంకటయ్య,కెజికేఎస్ పట్టణ అధ్యక్షులు గుడాల గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఏలికట్టె రాము, బూడిద చందు,నాయకులు బుడిగే శ్రీనివాసు,పోతుగంటి ప్రసాద్, గుడాల రాజయ్య, శ్రీనివాస్, సత్తయ్య,శ్రీహరి,గొట్టిపర్తి రాజు, ఐలయ్య, నర్సింలు, క్రిష్ణ మూర్తి, బాల్ రాజు, బాను చందర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ఎస్ఐ బి.సౌజన్య

**బెజ్జంకి ఆగస్టు 13 ప్రజా జ్యోతి :** డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్ఐ బోయిని సౌజన్య కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బుధవారం రోజున మాదక ద్రవ్యాలను నిరోధించడానికి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన స్థానిక ఎస్ఐ బి. సౌజన్య మాట్లాడుతూ, మాదక ద్రావ్యల వినియోగం వల్ల యువత ఏ విధంగా నష్టపోతున్నారో వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటు కోసం కృషి చేయాలని, చదువుకునే సమయంలో మాదక ద్రవ్యాల బారిన పడి యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. అనంతరం విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిరోదనకు ప్రతీ ఒక్కరూ కృషి చేసి, డ్రగ్స్ రహిత సమాజ ఏర్పాటుకు సహకరించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల




ఇన్చార్జి ప్రిన్సిపల్ కె.సదానందం, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ టి.రాజా రమణారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.ప్రవీణ్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు ఎన్.శివకుమార్, వెంకట నాగేశ్వర్, సుమన్ రాజా కళ్యాణ్, సరిత, రోహిని, మురళి, శేషశయన, ఆంజనేయులు, మహిళా శిశు, సంక్షేమ ప్రతినిధి పద్మ, పోలీసు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన

- ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి.
- స్కూలు వాతావరణం చాలా బాగుంది. పర్యటనలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**చేర్యాల ఆగస్టు13(ప్రజాజ్యోతి):**చేర్యాల మండలంలోని ముస్యాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ లీవ్ లెటర్ చెక్ చేశారు. ఓపి రిజిస్టర్ చెక్ చేస్తూ ఎక్కువ ఎలాంటి కేసులు వస్తున్నాయి, ఎంతమంది వస్తారు,అనే విషయాలను ఆరా తీశారు.మెడిసిన్ అందుబాటులో ఉన్నాయా సీజనల్ వ్యాధులకు సంబంధించి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ల్యాబ్ లో చేసే టెస్ట్ లు టీ హబ్ కి పంపించే టెస్ట్ ల వివరాలను ఆరా తీశారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ కు తెలిపారు. అనంతరం చేర్యాల మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ పర్యటించారు.మోడల్ స్కూల్ వాతావరణం చాలా బాగుందని తెలిపారు. స్కూల్ స్లాబ్ నుండి నీరు కారుతుందని ఉపాధ్యాయులు తెలుపగా బిల్డింగ్ పైకి ఎక్కి చూసి దాబా పైన పడిన నీళ్లు ఎప్పటికప్పుడు బయటికి వెళ్లే పైపుల వెంబడి పూర్తిగా బ్లాక్ అయిన




మూలంగా నీరు కారుతూ స్లాబ్ డ్యామేజ్ అవుతుందని గ్రహించిన కలెక్టర్ ఎల్లప్పుడు చెత్తాచెదారం లేకుండా శుభ్రం చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చెట్ల ఆకులు దాబాపైకి రాకుండా ట్రిమ్మింగ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సెలబస్ ఎంతవరకు చెప్పారు అనే విషయాలు అడుగుతూ పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం సెలబస్ పూర్తి చేయాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తాసిల్దార్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

బీఎస్పీ ఆగ్రహం

**కోహెడ, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** ఇందిరమ్మ ఇల్లు పథకం కేటాయింపులో అవకతవకలు జరుగుతున్నాయని బహుజన్ సమాజ్ పార్టీ ఆరోపించింది. మూడు నెలలుగా అమలులో ఉన్న పథకంలో మొదటి, రెండో విడతలో నిజమైన నిరుపేదలకు ఇళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే కేటాయిస్తున్నారని మండిపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి ఇళ్లు ఇస్తామని చెప్పినా, కోహెడ మండలంలోని పలు గ్రామాల్లో అవకతవకలు వెలుగుచూస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ అధికారి తక్షణమే విచారణ జరిపి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన చేపడతామని




హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరుపోతుల రవీందర్ అడ్వకేట్, నియోజకవర్గ ఇన్చార్జి బోయిని బాబు, అధ్యక్షుడు వేల్పుల రాజు, సీనియర్ నాయకులు ఎనగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయకు దరఖాస్తు గడువు పొడిగింపు

వర్గల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 2026– 27 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతిలో ప్రవేశము కొరకు ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్ లైన్లో దరఖాస్తు గడువును విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సౌలభ్యం కొరకు పరిపాలనా కారణాల రీత్యా ఆగస్టు 27 (బుధవారం )వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ శ్రీ దాసి రాజేందర్ గారు తెలిపారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, లేదా గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం ఐదవ తరగతి(2025 బి26) చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీ దాసి రాజేందర్ కోరారు. నవోదయలో ఆరవ తరగతి ప్రవేశం కోరేటటువంటి అభ్యర్థులు ప్రస్తుతం ఐదో తరగతి ఉమ్మడి జిల్లాలోనే చదువుతూ వుండి, అభ్యర్థుల తల్లిదండ్రుల నివాసము ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా లేదా మొబైల్ ఫోన్ ద్వారా ఆన్ లైన్ లో ఉచితంగానే దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకు గాను ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధ్రువపత్రం,ఫోటోతో దరఖాస్తును ఆన్లైన్లో సమర్పించవచ్చు. ఆగస్టు 27 వ తేదీ చివరి తేదీ అని,ఉమ్మడి జిల్లాలోని తల్లితండ్రులు,ఉపాధ్యాయులు త్వరపడి తమ తమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యల కోసం బిజెపి భరోసా



గతంలో నవోదయ విద్యాలయంలో, రోడ్ కోసం సీతారాంపల్లి గ్రామ కార్యకర్తలు మెదక్ శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి గాను నేడు రాష్ట్ర బిజెపి పార్టీ కార్యాలయంలో బీజేపీ బరోసా కార్యక్రమంలో శ్రీ మాధవనేనీ రఘునందన్ రావు గారు ఈ యొక్క రోడ్ కోసం 13 లక్షల రూపాయలు ఎస్టిమేషన్ ప్రకారం మంజూరు చేస్తానని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతిరెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి పంపరి రమేష్, బూత్ అధ్యక్షులు రేన్ దాస్, గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ మరియు మాజీ బూత్ అధ్యక్షులు రామాంజనేయులు పాల్గొనడం జరిగింది.

## వ్యక్తి అదృశ్యం



గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి గారు తెలిపిన వివరాల ప్రకారం, కాలనీ, ఎర్రవెల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల కనకరాజు తండ్రి మల్లయ్య, వయస్సు: 30సం" గారు సింగాయపల్లి గ్రామం లోని సుమతి సీడ్స్ కంపెనీ లో పనిచేస్తాడు. తేదీ 12.08. 2025 నాడు ఉదయం కంపెనీ కి వెళ్ళాడు. సాయంత్రం డ్యూటీ ముగిసిన తరువాత ఇంటికి వెళ్ళలేదు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ చేయబడింది. చుట్టూ ప్రక్కల, బందువుల ఇండ్లలో వెతికినా కనకరాజు ఆచూకీ తెలియకపోవడం తో ఈరోజు తేదీ 13.08.2025 నాడు కనకరాజు భార్య గారు ముచ్చర్ల రజిత ఇచ్చిన పిర్యాదు పై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది

# జహీరాబాద్ పట్టణాన్ని పట్టించుకునే నాధుడే లేడా





పట్టణంలో తక్షణమే సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మించాలి

ముంపు కాలనిగా వసంత్ విహార్ కాలని

బురదమయం అవుతున్న కాలనీల్లో ప్రజా ప్రతినిధులు,అధికారులు పర్యటన చేయాలి

సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ కార్యదర్శి మహిపాల్

సమస్యలను పరిష్కరించాలని వసంత్ విహార్ లో సిపిఎం సంతకాల సేకరణ

**జహీరాబాద్,ఆగష్టు 13( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నా సమస్యల పరిష్కారానికి పట్టించుకునే నాధుడే కరువయ్యారని రోజూ కురుస్తున్న వర్షాలకు పాడవుతున్న రోడ్స్,మురికి కాలువలు సమస్య లను పరిష్కరించకుండా కనీసం నడవడానికి వీలు లేనటువంటి రోడ్స్ గా మారీ, బురద మయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నా ప్రమాదాలు జరుగుతున్న కనీస చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదని, వసంత్ విహార్ కాలనీ మూర్కే నీళ్లతో వర్షపు నీళ్లతో ముంపు కాలనీగా మారిందని తక్షణమే ఈ సమస్య పరిష్కారానికి సిసి రోడ్లు మురికి కాలువలు వేయాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు ఎస్ మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం బస్తీ బాటలో భాగంగా బుధవారం వసంత్ విహార్ కాలనీలో పర్యటించి ప్రజలతో సంతకాల సేకరణ చేసిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ ఆదర్శనగర్ నుండి చెన్నారెడ్డి నగర్ నుండి వసంత విహార్ కు వచ్చే రోడ్లు పూర్తిగా దెబ్బతిని ఆ కాలనీకి జహీరాబాద్ లోని అనేక ప్రాంతాల నుంచి వచ్చే నీటిని కూడా అక్కడే చేరుకోవడంతో ఇళ్లలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని ఇల్లు ఇళ్ళు మునుగు తున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతి నిధులు తక్షణమే కాలనీ లను పర్యటించి సమస్యకు పరిష్కారం చూపాలని అన్నారు. వసంత్ విహార్ లో ఉన్న విద్యా సంస్థలకు, ఆదర్శనగర్లో ఉన్న విద్యా సంస్థలకు వెళ్లేందుకు కూడా పిల్లలకు ఇబ్బంది అవుతున్న కనీసం ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు ప్రజాప్రతి నిధులు ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపకుంటే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిరుపతి సలీముద్దీన్ ముతబీర్ నరేష్, ప్రజా సంఘాల సందీప్ రెడ్డి, సాయి గౌడ్, కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులలో చదివే విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి.

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి.

**మునిపల్లి ఆగస్టు 13 ప్రజాజ్యోతి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి మునిపల్లి ప్రాథమిక పాఠశాల మరియు మునిపల్లి హరిజన వాడ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులందరికీ స్వంత ఖర్చులతో స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య లభిస్తుందని, ప్రాథమిక స్థాయిలో చదువుల కోసం పిల్లలని ప్రయివేటుకి పంపకుండా అన్ని అర్హతలుగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్న ప్రభుత్వ బడులకి పిల్లలని పంపాలని తెలిపారు. ప్రస్తుతం విద్యాశాఖ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యవేక్షణలో ఉండడంతో , రాష్ట్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ బడులకి ఉచిత విద్యుత్తు తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ బడులకి కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతుల కల్పిస్తున్నారని, పిల్లల చదువులకోసం తల్లిదండ్రులు ఆర్థిక భారంతో చితికిపోవద్దని కోరారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారి ప్రోత్సాహం తో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకి ప్రయివేటు విద్యార్థుల మాదిరి స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు షూ అందిస్తున్నామని, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం స్థానంలో దామోదర నర్సింహ గారి సహకారంతో అతి త్వరలోనే నాలుగున్నర కోట్ల రూపాయలతో అన్ని హంగులతో కూడిన నూతన పాఠశాల భవనాన్ని కూడా నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుపుతూ, పాఠశాలకి సంబందించిన ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం మండల విద్యాధికారి భీమ్ సింగ్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకి స్పోర్ట్స్ యూనిఫామ్ మరియు షూ




అందించడం చాలా అభినందనీయమని కొనియాడారు..ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోనే మండలంలోని ఉపాధ్యాయులకి ఎఫ్ ఎల్ ఎన్ మరియు కంప్యూటర్ ఆధారిత తరగతులపై ప్రత్యేక శిక్షణ అందించని మునిపల్లి పాఠశాలకు త్వరలోనే కంప్యూటర్ లు వస్తున్నాయని కాబట్టి ప్రభుత్వ బడులలోనే పిల్లలని చదివించాలని కోరారు. అనంతరం పాఠశాల తరపున దాతలకి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ మండల విద్యాధికారి భీమ్ సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, నాగభూషణం ఇతర నాయకులు బాలాజీ నర్సింలు, వినాయకుమార్, నవీన్, ప్రశాంత్, భీమన్న, కేదరనాథ్, ప్రభాకర్, ప్రభుదాస్, నరేష్,మహేష్, విట్టల్ రెడ్డి, ఎల్లగౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాములమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మధురిమ, కవిత, అరుణకుమారి, చంద్రమౌళి, బుష్రావిద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## రైతులకు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే లాభసాటి.

**లీగల్ ఎంపవర్ మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ భూభారతి రూపకర్త**

**భూమి సునీల్.**



**చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి)** ప్రభుత్వాలు లెక్కలేని చట్టాలు రైతుల కోసం చేసినప్పటికీ వాటితో పాటే ఎన్నో హక్కులు కూడా రైతులకు ఉన్నాయని, ఈ చట్టాలు రైతులకు తెలవయని లీగల్ ఎంపవర్ మెంట్ అండ్ అసిస్టెన్స్ ఫార్మర్స్ సొసైటీ ప్రతినిధి భూభారతి రూపకర్త భూమి సునీల్ అన్నారు. సాగు న్యాయ యాత్రలో భాగంగా బుధవారం మధ్యాహ్నం చిన్నశంకరంపేటకు చేరుకుంది. సాగు న్యాయ యాత్రలో భాగంగా మండలంలోని రైతు వేదిక తాసిల్దార్ కార్యాలయంలో అధికారులు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎవరికోసమైతే చట్టాలు సంక్షేమ పథకాలు తీసుకువచ్చారో, వారికే ఆ విషయాలపై అవగాహన లేకపోతే ఎలా అన్నారు. అందుకే లీఫ్స్ సంస్థ చట్టం రైతు చుట్టం కావాలంటూ, సాగు న్యాయ యాత్రను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్ గారు నేతృత్వం వహించగా ,లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో "రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం" అనే లక్ష్యంతో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా, శ్రీ భూమి సునీల్ మాట్లాడుతూ, తెలంగాణలో174 భూ చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. ప్రధానంగా రైతులకు భూమి, సాగునీరు, విత్తనం, మార్కెట్లు, పంట రుణాలు, పంటల బీమా గురించి భూమి సునీల్ రైతులకు వివరించారు. రైతులను నేరుగా అడిగి వారు ఎదుర్కొంటున్న సమస్యలను భూమి సునీల్ తెలుసుకున్నారు. భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సమావేశంలో పాల్గొన్న, శ్రీ హరి వెంకట ప్రసాద్, ఓఎస్డీ రైతు కమిషన్ చైర్మన్ శ్రీ భూధాన్ బోర్డ్ మాజీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఓఎస్డి హరి సంస్థ న్యాయవాదులు అభిలాష్, జీవన్, మల్లేశ్ , ప్రవీణ్, సందీపు కుమార్, స్థానిక వ్యవసాయాధికారి లక్ష్మి ప్రవీణ్, తాసిల్దార్ మాలతి, ఆర్ఐ. రాజు, ఏఈవో లు నాగేందర్ , మధులిక, రైతులు పాల్గొన్నారు.

## వరద ప్రవాహం ఎప్పటికప్పుడు

**పర్యవేక్షించాలి: సబ్ కలెక్టర్ ఉమా హారతి**



**సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) జలాశయాన్ని నారాయణ్ ఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ ఉమా హారతి సందర్శించారు. జలాల స్టోరేజ్ ను పరిశీలించారు. సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ.. నేటి నుంచి మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్న దృష్ట్యా, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రాజెక్టులో వరద ప్రవాహం పై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఇందులో తహశీల్దార్ హేమంత్ కుమార్, ఏఈ, ఎస్సై-2 నారాయణ సిబ్బంది ఉన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రాంప్ దిష్టి బోమ్మ దగ్ధం




జహీరాబాద్,ఆగస్టు 13(ప్రజా జ్యోతి న్యూస్ ) పట్టణములో బుదవారం రోజు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రాంప్ దిష్టిబొమ్మను సీపీఐ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు దగ్ధం చెయ్యడం జరిగింది. అనంతరం ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి క.నర్సిములు మాట్లాడుతూ భారతదేశం పై విధించిన 50/, శాతం సుంకని పెంచే అధికారం ట్రాంప్ కు ఎక్కడిదని ఆయన అన్నారు. తన అధికారం చేలాయించాలని చూస్తే భారత్ ఉరుకోదని మండిపడ్డారు. అసలు డబ్లు.టి.ఓ లో భరత్ పై సుంకలు పెంచాలని చర్చ జరిగిందా అలా జరగకుండ అమెరికాకు సుంకలు నిర్ణయం చేసే అధికారం ఎక్కడిదని ఆయన అన్నారు.రష్యా నుంచి ఇంధనం.చమురు. భారతకు ఎప్పటి నుంచో దిగుమతి చేసుకుంటుంది.అదే సకుతో ఈరోజు ట్రాంప్ సుంకలు పెంచారని పెంచిన సుంకలకు మోడీ ప్రభుత్వం తలోగ్గద్దని ఆయన అన్నారు. పెంచిన సుంకలు భారత్ లోని వ్యవసాయము రైతులపై కర్మాగారంల పై అనేక రంగాలపై భారం పడుతుందని ఆయన అన్నారు. ట్రాంప్ తన దేశంలో పండించే పంటలను భారత్ కు పంపించి కార్పొరేట్ వ్యవస్థలకు కట్టబెట్టి తన ఆధిపత్యాన్ని చెలాయించే విధముగా ట్రాంప్ పన్నాగం పన్ని 50/. శాతం భరత దేశం పై సుంకలు విధించారని ఆయన అన్నారు. నరేంద్రమోదీ అమెరికాతో స్నేహం చేస్తే ఇదే విదంగ భారత దేశంపై సుంకల మోత మోగిస్తారని అది మోడీ ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. నరేంద్ర మోదీ కార్మికులను నటింటే ముంచారని కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్పొరేట్ వ్యవస్థలకు అప్పగించరని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ స్థలను బ్యాంకింగ్, విమానయాన, టెలిఫోన్, బి హెచ్ ఇ ఎల్ రక్షణ రంగం, డిఫెన్స్, వివిధ రంగాలను ప్రై వేటు పరం చేశారని అన్నారు. ట్రాంప్ విధానాలను భరత్ తిప్పి కొట్టాలని దేశ వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంగం బి కె ఎం యు మరయూ ఏఐటి యుసి అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ట్రాంప్ దిష్టి బొమ్మను దగ్ధంతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అష్ఫల్, రాజు, శంకర్, వినయ్, ఏసురతనం, విశ్వనాత్, రాములు, గౌస్, క.నర్సిములు జహీరాబాద్ ఏఐటియూసి డివిజన్ కార్యదర్శి పాల్గొన్నారు.


# అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం



నారాయణ్ ఖేడ్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బుధవారం నాడు ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రపంచ విజ్ఞాన అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ లో తమవంతు పాత్రను పోషించాలని తిరువనంతపురం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . బుధవారం నాడు జిల్లా పరిషత్ పరిశోధన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్ రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పని చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు . మానవ జీవితంలో సైన్స్ అనేది ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని దానిని ఎంతగా అభివృద్ధి పరుస్తే అంత సమాజం ఉన్నతంగా జీవిస్తుంది అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు అనేక రకాలైనటువంటి ఆవిష్కరణలో చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తగిన స్థలాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్ గౌడ్ . ఉపాధ్యాయులు రాజశేఖర్ వెంకట్రావు రాజయ్య చంద్రశేఖర్లక్ష్మణరావు ధన్సింగ్ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయండి

-అందోల్-జోగిపేట మున్సిపల్ కమిషనర్ రవీందర్



అందోలు, ఆగస్టు 13, (ప్రజాజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరు ఉండకూడదు అని, వెంటనే ఖాళీ చేసి సురక్షితమైన ప్రదేశాలకు తరలి వెళ్లాలని ఆందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ పట్టణవాసులకు రవీందర్ సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో ఈ నెల 14,15,16 తేదీలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో పట్టణంలో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ పట్టణవాసులకు భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం తగు సూచనలు చేశారు. అవసరమైతే తప్ప వర్షం పడుతున్నప్పుడు ఎవరూ బయటికి రావద్దని, మ్యాన్ హోల్ లను జాగ్రత్తగా పరిశీలిస్తూ ప్రయాణం సాగించాలన్నారు. ప్రమాదకరంగా ఉన్న ఇండ్లలో ఎవరూ నివసించవద్దని, సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు ఫాగింగ్, దోమల నివారణకు మందు పిచికారి చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు నేపథ్యంలో అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైతే సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మున్సిపాలిటీ పరిధిలో 'మాన్సూన్ రెస్క్యూ టీమ్' ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 8121232528 అను నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.

## టిఎల్ఎం నమూనా ప్రదర్శనను పరిశీలించిన డీఈవో రాధా కిషన్



చిన్నశంకరంపేట (ప్రజా జ్యోతి) విద్యార్థులు సులభతరం విద్య నేర్చుకోవడం కోసం టి ఎల్ ఎం మేళా ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో మండల విద్యాధికారి పుష్ప వేణి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, మండల స్థాయి టి ఎం ఎల్ మేళాలో ఉపాధ్యాయులు నమూనా ప్రదర్శనను నిర్వహించడం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మండలంలోని ప్రైమరీ యుపిఎస్ 44 పాఠశాలల ఉపాధ్యాయులు విభిన్న రకాల నమూనాలు ప్రదర్శించడం ఎంతో అభినందనీయమన్నారు. వాటి పనితీరు విద్యార్థిని విద్యార్థులకు సులభతరంగా నేర్చుకోవడం, విద్య నేర్చుకోవడానికి అణువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుష్ప వేణి, ఎస్సై నారాయణ, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు జాగ్రత్తగా ఉండాలి

సీఐ

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి ముందస్తు జాగ్రత్త




సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):సంగారెడ్డి జిల్లా కంగ్టి సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... కంగ్టి, సిర్గాపూర్, కల్హేర్ మండల, మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో సంగారెడ్డి జిల్లాలో రాబోయే మూడు రోజులు రెడ్ అలెర్ట్ సూచించారు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, రోడ్ల పైన, బ్రిడ్జిల పైన, వాగుల్లో ప్రవహించే ప్రవాహంలో తొందర ఉందని దాటడానికి ప్రయత్నించవద్దని, అత్యవసరమైతే తప్ప బయటకి వెళ్ళవద్దని, పాడుబడ్డ లేదా శిథిలావస్థకు చేరువైన ఇండ్లల్లో ఉండరాదని, తడి ఉన్న కరెంట్ వైర్లను, స్థంబాలను తాకవద్దని, అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడితే సంబంధిత అధికారులకు (లేదా) పోలీస్ వారికీ (లేదా) డయల్ 100 నెంబర్ కి కాల్ చేయ్యాలని సీఐ వెంకట్ రెడ్డి సూచించారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

:ఎస్సై మధుసూదన్



కల్హేర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి) :సంగారెడ్డి జిల్లా కల్హేర్ మండల పరిధిలోని బాచే పల్లి మినీ గురుకులానికి ఎస్సై మధుసూదన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై విద్యార్థులతో మాట్లాడుతూ...ప్రతి ఒక విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలన్నారు. తల్లితండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థికి ఎస్సై చేతులమీదుగా దుప్పట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కవిత, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, సాయి ప్రసాద్, అధ్యాపకబృందం పాల్గొనడం జరిగింది.

# గీతం కు వీరంగన' అవార్డు

-గీతం ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ సత్కారం




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి ఆగస్టు 13:** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ ప్రతిష్టాత్మకమైన 'వీరంగన' అవార్డును అందుకున్నారు. భారత నావికాదళానికి చెందిన నావల్ వైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ అవార్డును ఆమెకు సమాజ సేవ, సంక్షేమ కార్యక్రమాల్లో చేసిన విశేష కృషిని గుర్తిస్తూ ఢిల్లీలోని మానెక్ షా కేంద్రం జోరావర్ ఆడిటోరియంలో బుధవారం ప్రదానం చేశారు సామాజిక సహకారాలు అందించిన నావికాదళ అధికారుల భార్యలకు ప్రదానం చేసే ఈ బిరుదు కోసం డాక్టర్ ప్రీతి పలు రంగాలలో చొరవలు తీసుకున్నారు. వీటిలో రక్షణ కుటుంబాల పిల్లల కోసం పర్యావరణ అవగాహన కల్పించే యూత్ ఎకో క్లబ్ స్థాపన, ఏఐ-ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియాపై వర్క్‌షాప్‌లు, పర్యావరణ అనుకూల వీధి నాటకాలు, చెట్ల పెంపకం, ఉచిత ఆర్గానిక్ గార్డెనింగ్ తరగతులు ముఖ్యమైనవి. అలాగే వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు మద్దతు ఇవ్వడం, నావికా మహిళా వ్యాపారవేత్తలకు మార్గదర్శనం చేయడం, పర్యావరణ దుస్తుల తయారీ ప్రోత్సాహం, సాహస యాత్రల ద్వారా నావికాదళ అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలలోనూ ఆమె చురుకుగా ఉన్నారు. అంతర్జాతీయ రక్షణ ప్రదర్శన 2023)లో నావికా సమాజానికి ప్రాతినిధ్యం వహించడం, రక్షణ సేవలకు సాంకేతిక పరిష్కారాల అభివృద్ధి, రక్షణ కుటుంబాల స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడం వంటి కార్యక్రమాల్లోనూ ఆమె పాల్గొన్నారు. సామాజిక సేవతో పాటు డాక్టర్ ప్రీతి సాఫ్ట్‌వేర్ డెవలపర్, గీతం ప్రొఫెసర్, టెక్సాస్, సింగిడునమ్ విశ్వవిద్యాలయాల విజిటింగ్ ప్రొఫెసర్, టీసీఎస్ సబ్జెక్ట్ మేటర్ నిపుణురాలు, కౌన్సెలర్, యోగా బోధకురాలు, సంఖ్యాశాస్త్రవేత్త, జ్యోతిష్య నిపుణురాలు, మాస్టర్ రేకి బోధకురాలిగా బహుముఖంగా రాణిస్తున్నారు. డాక్టర్ ప్రీతిని గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.సీతారామయ్య, అధ్యాపకులు, పరిశోధకులు అభినందించారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకె

- టిఎల్ఎం మేళ



**తూప్రాన్ ప్రజాజ్యోతి ఆగస్టు 13** తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం సమీకృత బాలుర వసతి గృహం లో టియల్ఎమ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఇఓ,డిఎస్పి,ఆర్డీవో జెడ్పి సీఈవో, హాజరై గ్రామాల వారీగా ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన టీచర్ లెర్నింగ్ మెటీరియల్ ను ప్రత్యేకంగా వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రథమంగా విద్యను అభ్యసించే చిన్నారులు, విద్యార్థులు ముందుగా అమ్మని ఆదర్శంగా తీసుకోవాలని అమ్మను మించిన అధ్యాపకులు ఎవరు లేరన్నారు. తర్వాత స్థానం పాఠశాలలో ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థులు తాము సొసైటీలో ఏదైనా సాధించారంటే దానికి ముఖ్య కారణం ఉపాధ్యాయులేనన్నారు. విద్యను అభ్యసించే సమయంలో విద్యార్థులు మూడు రకాలుగా ఉంటారని తెలిపారు. మొదటి రకంలో చురుకైన విద్యార్థులు, రెండవదిగా మధ్యస్థ విద్యార్థులు, మూడవది మందమతి కలిగిన విద్యార్థులు, ఇలాంటి స్వభావంతో ఉన్నవారికి వారి స్థాయిలో వారి మేధాశక్తి తగ్గట్టు విద్యను బోధించాలన్నారు. ఇలాంటి శిక్షణతో ఉపాధ్యాయులు మెలకువలు పొందాలన్నారు, అంతేకాకుండా క్రమశిక్షణ, విధేయత, పెద్దలపట్ల గౌరవాన్ని నేర్పించేది ఉపాధ్యాయులే అన్నారు. ముఖ్యంగా దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించేది అధికారులే అని, ఎందుకంటే అత్యున్నత విద్యను అభ్యసించి వారి వారి శాఖలలో నీతి నిజాయితీగా పనిచేయాలని, కిందిస్థాయి అధికారులకు బాసటగా నిలవాలన్నారు. కాబట్టి తల్లిదండ్రులు వారి గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించితే ఉన్నత విద్య అభ్యసించి దేశానికి ఉపయోగపడే యువతగా తయారు కావడం జరుగుతుందని, ప్రతి గ్రామస్థాయిలో పాఠశాల ఉంటుందని, ఆ పాఠశాలకు గ్రామంలోని పెద్దలు యువకులు అభివృద్ధికి బాసటగా నిలవాలి అన్నారు. ఇందులో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, వైద్య అధికారి అమర్ సింగ్, ఎస్ఐ శివానందం, మండల విద్యాధికారి సత్యనారాయణ, ఎంపీడీవో, హాస్టల్ వార్డెన్, మండలంలోని గురుకుల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తం

ఎస్సై సుజిత్




**న్యాల్కల్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లాన్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ ఎస్సై సుజిత్ ప్రజలకు ముందస్తు హెచ్చరిక. మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. వాగులు, సితిలావస్థ భవనాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాల కారణంగా పారుతున్న వాగుల, కాలువలను, నదులు ప్రజలు ఎవరైనా దాటే ప్రయత్నం చెయ్యరాదని, నీటి ప్రవాహం ఉద్రిక్తంగా ఉంటుంది కాబట్టి జాగ్రత్తలు పాటించాలన్నారు. అలాగే పిల్లలు ఎవరుకూడా ఈతకు, మత్స్య కారులు చేపల వేటకు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రతలు పాటించాలని ఎస్సై సుజిత్ సూచించారు.

## జర జాగ్రత్త..

మునిపల్లి మండల ప్రజలకు మునిపల్లి పోలీస్ హెచ్చరిక,



**మునిపల్లి ఆగస్టు 13 ప్రజాజ్యోతి:** 1.సింగూర్ పరివాహక ప్రాంతంలో ఎవరు కూడా వెళ్లకూడదు. 2.చేపలు పట్టుటకు, ఈత కొట్టడానికి వెళ్లరాదు. చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లరాదు. 3.వర్షం పడే సమయంలో చెట్ల కింద ఉండరాదు, ఎందుకంటే చెట్లపై పిడుగులు పడే అవకాశం ఉంది. 4.గ్రామాలలో గల విద్యుత్ స్తంభాల ను ముట్టరాదు. 5.గ్రామాలలో పాడుబడిన ఇండ్లలో ఉండరాదు.

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

: ఎస్సై మహేష్



**సిర్గాపూర్ ఆగస్టు 13(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని వాసర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో మాదకద్రవ్యాల నివారణపై ఎస్సై మహేష్ బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యఅతిథిగా సిర్గాపూర్ ఎస్సై మహేష్ పాల్గొని విద్యార్థులకు మదకద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి హానికరమన్నారు. అదే విధంగా మైనర్లు వాహనాలు నడపారాదని, ఎవరైనా మాదకద్రవ్యాలు తీసుకున్నట్లయితే సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులతో కలిసి ఎస్సై మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

ఎస్సై పోచయ్య




**ప్రజా జ్యోతి రేగోడ్‌బి(13 ఆగస్టు 25):** మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు డ్రగ్స్ చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని మంచి జీవితాలను చేసుకోవద్దని అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు గంజాయి మత్తు పదార్థాలు వాడకంతో జీవితాలు నాశనమై భవిష్యత్ లేకుండా పోతుందన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యతో పాటు మంచి ఆరోగ్యం కోసం నిత్యం చేయాలన్నారు.అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ పోలీసు సిబ్బంది ఉన్నారు

# మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఘన స్వాగతం





దిదిదితునికి నల్ల పోచమ్మ దేవి ఆలయం, కౌడిపల్లి లోని మార్కండేయ మహర్షి మహేశ్వరాలయం

శ్రీ అభయ సీతారామాలయం, పోచమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు..

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 13**మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి శస్త్ర చికిత్స, ఆరు నెలల విరామం తర్వాత కౌడిపల్లి స్వగ్రామానికి బుధవారం రాకను పురస్కరించుకొని స్థానిక ప్రజా ఘన స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్ ఏర్పాటుచేసి పూల వర్షం కురిపిస్తూ టపాసుల మోత తో మదన్ రెడ్డికి జై అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు ముందుగా తునికి నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌడిపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ స్థలాన్ని సందర్శించారు . అలాగే శ్రీ అభయ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి, మహమ్మద్ నగర్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్నం రెడ్డి, గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మదన్ రెడ్డిని పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి తన చూపించిన ఆధార అభిమానాలకు ఆ భగవంతుడి కృప కటాక్షాలతో ప్రజలంతా సుభక్షంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి వైస్ చైర్మన్ చిన్న చిన్న రెడ్డి ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా, కుర్మా లక్ష్మణ్,మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, దొంతుల దుర్గయ్య రాజు పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య, యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేష్, నాయకులు సత్యనారాయణ గౌడ్ పుండరీకంగౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జగన్, కె లక్ష్మణ్ , పాండు, ఈ లక్ష్మణ్, మోతిలాల్ గౌడ్ పెంటగౌడ్, అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



ప్రమాద అంచున ఉన్నా, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించకూడదు..

జహీరాబాద్ సబ్-డివిజన్ పరిధిలో గల చెరువు, వాగులు, బ్రిడ్జ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఎఎస్, జిల్లా ఎస్పీ గారు.


అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి. : జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి ఆగస్టు 13 (ప్రజా జ్యోతి)** గత రెండు, మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా, రానున్న రెండు రోజులలో జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరే వరద ప్రవాహం వలన చెరువులు, వాగులు, బ్రిడ్జ్ ల వద్ద పరిస్థితిని సమీక్షించడానికి జహీరాబాద్ సబ్-డివిషన్ పరిధిలో గల చెరువులు, బూచనెల్లి వాగు, నారింజ బ్రిడ్జ్, రాయిపల్లి బ్రిడ్జ్, జరాసంఘం, న్యాలకల్, రాయికోడ్ మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ గారు, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇండ్లు, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జలాశయాలు చెరువులు, కుంటలు నిండు కుండలా మరే అవకాశం ఉందని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను చూడడానికి, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. నిన్న రాయికోడ్ మండలం లోని యుసుఫ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పిట్టవాగు దాటుతు ప్రమాదవశాత్తూ మృతి చెందాడని పిట్ట వాగును సందర్శించిన ఎస్పీ గారు.. గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. వరద ప్రవాహం వచ్చే సమయంలో ఎవ్వరూ వాగును దాటాడానికి ప్రయత్నించకూడదని, సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ సందర్భనలో ఎస్పీ గారు వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్ డివిజన్ ఎస్ఐ లు చైతన్య కిరణ్ తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మెదక్

మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )**మెదక్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ సిబ్బంది నతానియల్ లేట్.శాంతి కుమారి కూతురు అమూల్య వివాహం కీర్తి కుమార్ తో బుధవారం మెదక్ సీఎస్ఐ చర్చిలో జరిగింది. మరియు మెదక్ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉద్యమకారులు సాప. పాపయ్య శేఖమ్మ కుమారుడు శ్రావణ్ వివాహం శ్రావణి తో మెదక్ పట్టణంలోని న్యూ భారత్ ఫంక్షన్లో జరిగింది. ఈ వివాహాలకు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇఫ్కో మాజీ డైరెక్టర్ యం.దేవేందర్ రెడ్డి లు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. వీరితోపాటు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు. ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆరేళ్ల. గాయత్రి, ఆర్కే.శ్రీనివాస్, మెదక్ హవెలిఘన్పూర్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగ రెడ్డి, కృష్ణ గౌడ్, కిష్టయ్య, ప్రభు రెడ్డి,మోచి. కిషన్, జుబర్ అహ్మద్,శ్రీధర్ రెడ్డి,కిరణ్, భువన్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎంపీడీవో సత్తయ్య



**కొండాపూర్ ప్రజా జ్యోతి** రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికల నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో సత్తయ్య పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. బుధవారం కొండాపూర్ ఎంపీడీవో కార్యాలయాల్లో మండలంలోని గ్రామపంచాయతీ సెక్రటరీల సమావేశం ఎంపీఓ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య మాట్లాడుతూ... భారీ వర్ష సూచనల నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా పంచాయతీ అధికారులు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలని సూచించారు. ఎక్కడ కూడా ప్రాణనష్టం, ఆస్తి నష్టం, మూగజీవాలు ప్రాణాలు కోల్పోకుండా ముందస్తుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నామని, అధికారులు, సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# పడమటి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు



**కొండాపూర్ ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి సిరిగిరి జన్మ దిన వేడుకలు పడమటి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డిలో ఘనంగా జరిగాయి.మండల పరిధిలోని మల్లెపల్లి గ్రామానికి చెందిన కృష్ణమూర్తి సిరిగిరి మంచితనానికి మారుపేరు అని చెప్పవచ్చు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. అమెరికాలో ఉన్నత చదువులు చదివిన ఈ యువకుడు సమాజ సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వ ఉద్యోగం కూడా వదిలేసి పూర్తిస్థాయిలో సేవా కార్యక్రమాలకు అంకితమయ్యారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. సేవా కార్యక్రమాలు.ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆలయాల నిర్మాణానికి ఆర్థిక సహాయం. ఇలా అనేక కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.ఈ జన్మదిన వేడుకల్లో బీ ఆర్ఎస్ యువ అనంత్ రెడ్డి. కొండాపూర్ మండలం కురుమ సంఘం యువజన అధ్యక్షుడు గొల్ల రాములు. కృష్ణమూర్తి మిత్రులు పాల్గొన్నారు.

# మారకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

ఎస్ఐ శంకర్




**అల్లాదుర్గం ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** నాషా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో అల్లాదుర్గం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం అల్లాదుర్గం ఎస్సై శంకర్ విద్యార్థులకు మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలన్నారు. డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరించాలన్నారు. ఎవరు కూడా డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. నేరమని అందుకు ఎంతటి వారికైనా చర్యలు తప్పవు అన్నారు. మత్తు పదార్థాలకు బానిసైతే అనారోగ్యానికి గురై కుటుంబాలు రోడ్డున పడుతుందన్నారు. అలాంటి దుస్థితి రాకుండా ఉండాలంటే వాటికి దూరంగా ఉంటే మంచిదని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాణ విద్యార్థి అంతరిక్ష పరిశోధన మన కర్తవ్యం అంశంపై అవగాహన .అంతరిక్ష విజ్ఞానంతోనే దేశ అభివృద్ధి..

ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి



**కల్హే ర్. 13.ఆగస్టు. ప్రజాజ్యోతి...** ప్రపంచ విజ్ఞాన అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ లో తమవంతు పాత్రను పోషించాలని తిరువనంతపురం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై కల్హే ర్ మండల ప్రాంతానికి చెందిన మార్డి గ్రామ నివాసి యేన్నాం హర్షవర్ధన్ రెడ్డి. కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పని చేస్తున్నారు . హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు . మానవ జీవితంలో సైన్స్ అనేది ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని దానిని ఎంతగా అభివృద్ధి చేస్తే మన దేశ సమాజం ఉన్నతంగా జీవిస్తుంది అన్నారు. కృషితో నాసి దుర్భిక్షం అన్నట్లు మన దేశానికి మిస్సైల్ పితామహుడుగా పేరుపొందిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇస్రోకు వన్నెతెచ్చిన మహానుభావుడు అని చిన్న గ్రామాన్ని నుంచి వచ్చి కృషి పట్టుదల ఆత్మవిశ్వాసం తోనే నాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ అధ్వర్యంలో పోక్రాన్ అణు బాంబు పరీక్షను నిర్వహించిన మహానుభావుడని ప్రతి ఒక్కరూ కష్టాన్ని. ఓదార్పు తో ఏదో కొత్తగా చేయాలని ఆశిస్తూ ముందుకు అడుగులు వేయాలని నేటి యువతీ యువకులు దేశానికి వెన్నుముకలను తెలిపారు. ఇస్రో శాస్త్రవేత్తలు అనేక రకాలైనటువంటి ఆవిష్కరణలో చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తగిన స్థలాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్ గౌడ్ . ఉపాధ్యాయులు తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీ



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 13** మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్ ఆవరణ పరిసర ప్రాంతాలలో బుధవారం కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం పర్యవేక్షణలో జాగిలాలతో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలలో భాగంగా తనిఖీలు నిర్వహించమన్నారు తనిఖీ ప్రదేశాలలో మాదగద్రవ్యాల ఎలాంటి అక్రమ రవాణా గాని వినియోగంగాని జరిగినట్లయితే  వరకు గుర్తించే ఆస్కారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పదకొండు ప్రముఖ హనుమాన్ దేవాలయాలను దర్శించి.జలభిషేకంతో పూజలు నిర్వహించిన భక్తులు .



**కల్హే ర్. 13. ఆగస్టు ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైనకల్హే ర్. లోని మార్డి గ్రామానికి చెందిన గ్రామస్తులు తండోపతండాలుగా శివనామ ఉచ్చారణ చేసుకుంటూ శివ శివ శరణం ఆనంద రూపశరణం కరుణించు రూపశరణం కరణం కటాక్షాలతో దైవించుమా లోకేశ్వర సకలజనులను పిల్లాపాపలను పశుపాదులను పాడిపంటలను కాపాడు ఓ బోలో శంకర అంటూ శివనామ పాటలు పాడుకుంటూ 11 గ్రామాలకు చెందిన ప్రముఖ హనుమాన్ మందిరాలను సందర్శించి జలాభిషేకం చేసిన భక్తులు ప్రతి గ్రామంలో శివనామంతో మారుమోగుతూ వచ్చిన భక్తులకు మర్యాదపూర్వకంగా భక్తిశ్రద్ధలతో ఆహ్వానం పలుకుతున్న గ్రామస్తులు

## ఎస్సై ని సన్మానించిన అప్పాజీ పల్లి ముదిరాజ్ లు



కొల్చారం (ప్రజాజ్యోతి )ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను ముదిరాజ్ లు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై మహమ్మద్ మోహినోద్దీన్ ను అప్పాజీ పల్లి ముదిరాజ్ సోదరులు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ యూస్నీ యాదగిరి. కొంగోటి వీరేశం. తిమ్మక్కపల్లి వెంకటేశం. చింతల సిద్ధ కన్నెబోయిన రామాంజం. బక్కిశేకులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నర్సాపూర్‌లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
నాయకత్వం బలంగా ఉంటే, దేశం అభివృద్ధి చెందుతుంది
మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నాయకత్వం బలంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని భాజపా మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం నర్సాపూర్ పట్టణంలో భారీ 'హర్ ఘర్' తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ ,వివిధ శాఖల అధికారులు విద్యార్థిని,విద్యార్థులు ప్రజలు పాల్గొని దేశభక్తిని చాటరు. త్రివర్ణ పతాకాన్ని చేత పట్టుకుని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల స్పూర్తితో యువత ముందుకు సాగాలని సూచించారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని హృదయపూర్వకంగా స్వాగతించడం, దేశం కోసం అభివృద్ధి దిశలో నడపడానికి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా'స్వదేశీ జాగరణ' వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్, నర్సాపూర్ మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్, రాజేందర్, అసెంబ్లీ కన్వీనర్ రమణారావు, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాదె బాలరాజు, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సంఘసాని రాజు, రామ్ రెడ్డి, నర్సాపూర్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, బీజేవైఎం నాయకులు అర్వింద్,మండల ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, శ్రీకాంత్ చారి, మండల ప్రధాన కార్యదర్శి నాగేష్, యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి అశోక్ షాదుల్లా, మండల నాయకులు మహేందర్ గౌడ్, శ్యామ్ గౌడ్ , బీజేవైఎం నాయకులు శ్రీనివాస్ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# రక్త మోడీనా జాతీయ రహదారి

ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్ టి సి డ్రైవర్లు
ఆగి ఉన్న ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం,
ఇద్దరికి తీవ్ర గాయాలు
తరచు ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని జాతీయ రహదారి యాజమాన్యం

**అల్లాదుర్గం ఆగస్టు 13 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం మండలం లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మండలంలోని చిల్వెర్ వద్ద 161 వ జాతీయ రహదారి లో మందాపూర్ అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన, మరొకరు విషమంగా ఉండగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి డిపో ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుండి లింగంపల్లి వైపు వెళ తుండగా చిల్వెర్ బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న ఆటో ను ఆర్టీసీ బస్సు ఢీకొనగా ఆటోలో ఉన్న ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో మండలంలోని అపోజిపల్లి గ్రామానికి చెందిన బాలరాజు 22) మృతి చెందగా , మరొకరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురిని నేషనల్ హైవే వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు ఏకమై జాతీయ రహదారిపై బైఠాయించారు. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు










పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో సంబంధిత అధికారులతో మాట్లాడి నచ్చ చెప్పారు. గ్రామస్తులు హైవేపై బైఠాయించడంతో రెండు గంటలసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ప్రమాదంలో గాయాలు అయిన వారు పోచయ్య చికోడు, ప్రవీణ్ మూసాపేట్, గోపాల్ పొడచన్ పల్లి, అంజయ్య అరికెల, ఆటోలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# సిద్దిపేట నియోజవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

పూజల హరికృష్ణ

**సిద్దిపేట( ప్రజా జ్యోతి)** నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్ష సూచన ఉన్నందున కాంగ్రెస్ పార్టీతాజామాజీ ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు ప్రతి గ్రామంలో తిరిగి ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలుసుకొని అధికారుల దృష్టికి తీసుకొని పోవాలని ఇంచార్జ్ హరికృష్ణ సూచించారు పూజల హరికృష్ణ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉన్న నా దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారుపట్టణంలో నాయకులు కౌన్సిలర్లు కార్యకర్తలతో కలసి వెంటనే పర్యటించా లి అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు




ఆర్టిసి ఎండి సజ్జనార. డ్రైవర్లకు కండక్టర్లకు రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా బహుమతిగా స్వీట్లు పంపిణీ ఆదేశం.



**కల్హే ర్. 13.ఆగస్టు. ప్రజాజ్యోతి** నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశం మాట్లాడుతూ. ఎండి సజ్జనార్ ఆదేశానుసారం. రాఖీ పౌర్ణమి సందర్భంగా నారాయణఖేడ్ టు పటాన్చెరువు లింగంపల్లి సికింద్రాబాద్ వరకు స్పెషల్ గా బస్సులు తిరగడం. డ్రైవర్లు కండక్టర్ సూపర్వైజర్లు. మెకానికులు. అందరి కృషి వలన ఈ నాలుగు రోజుల్లో. బాగా కష్టపడ్డందున మన డిపోకు ఆదాయం సమకూర్చినందున ఉద్యోగులకు. ఎండి సజ్జనార్ ఆదేశానుసారం డిపో ఉద్యోగులందరికీ స్వీట్లు ఇవ్వడం జరిగినది. ప్రతి ఒక్క ఉద్యోగి కి మరి అలాగే మన బస్సులో ప్రయాణం చేసిన అక్క చెల్లెలకు ప్రయాణికులకు. ధన్యవాదాలు తెలుపుతున్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎమ్మార్వో సరిత



**నంగునూరు ( ప్రజాజ్యోతి )** నంగునూరు మండల కేంద్రంలో భారీ వర్షాల నేపథ్యంలో మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంగునూరు ఎమ్మార్వో సరిత , ఎంపీడీవో లక్ష్మప్ప అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంగునూరు మండల పరిధిలోని ఖాతా, ఘనపూర్, అక్కెనపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక తహసీల్దార్ జి. సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప కలిసి పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. వాగు పరివాహక ప్రాంతాల్లో ఉండే రైతులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు ఉన్నందున వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, ప్రయాణికులు, స్థానికులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదా కోసమో, సెల్ఫీల కోసమో వాగులోకి దిగరాదని హెచ్చరించారు. వర్షాల వలన పంట నష్టం, ఆస్తి నష్టం సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ సరిత కోరారు. అనంతరం అక్కెనపల్లి వద్ద చెరువును పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలను వెంటనే ఖాళీ చేసి అందుబాటులో ఉన్న రైతు వేదికలో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం, జూనియర్ అసిస్టెంట్ మహేందర్ తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం రైతులు ఆగ్రోస్ ఫర్టిలైజర్ వద్ద పడిగాపులు

యూరియా దొరకక రైతులు ఇబ్బందులు

**రాయపోల్, ఆగస్టు 13 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పాలనలో రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తుంది. ఓ వైపు వర్షాలు పడుతుంటే మరోవైపు పంటలకు అవసరమ్యే యూరియా బస్తాల కోసం రైతులు ఎదురుచూస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. రైతులు తమ వ్యవసాయ పనులు వదులుకొనిఫర్టిలైజర్ షాపులు ఆగ్రోస్ కేంద్రల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి యూరియా కోసం రైతులు క్యూ లైన్లో నిలబడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. యూరియా కోసం రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.దమండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఉదయం ఆగ్రోస్ సెంటర్లకు చేరుకొని రెండు బ్యాగుల యూరియా కోసం వ్యవసాయ పనులు వదులుకొని నానా తంటాలు పడుతూ యూరియా కోసం అరి గోస పడుతున్నారు. వ్యవసాయ అధికారులు ఒకవైపు యూరియా కొరత లేదని చెబుతున్నప్పటికీ.. మరోవైపు ఆగ్రో సెంటర్ల వద్ద రైతులు యూరియా కోసం క్యూ లైన్లో ఉండడంతో పరిస్థితి ఏ విధంగా ఉందో తెలిసిపోతుంది. పంటలకు అవసరం ఉన్నప్పుడు యూరియాను సరఫరా చేయాలని అధికారులు రైతులు వేసిన పంటల అంచనాలకు అనుగుణంగా యూరియాను అందుబాటులో ఉంచితే తమకు ఈ కష్టాలు వచ్చేవి కావని రైతులు వాపోతున్నారు. రెండు బ్యాగుల యూరియా



తీసుకుంటే కచ్చితంగా నానో యూరియాను తీసుకోవాలని కరాకండిగా చెప్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నానో ఏరియా వాడకంపై అవగాహన లేని రైతులు దిక్కుతోచని స్థితిలో కొనుగోలు చేసి తీసుకుంటున్నారు. ఇప్పటికైనా రైతులకు అవసరపడే యూరియాను సరఫరా చేయాలని రైతులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక చాలా గ్రామాల రైతులు యూరియా దొరకకపోవడంతో నిరాశతో వారి గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. యూరియా దొరకని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు రోజులు పడిగాపులు కాసినా ప్రయోజనం లేకుండా పోయిందని పలు గ్రామాల రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియాను అందించాలని మండలంలోని ఆ గ్రామాలకు చెందిన రైతులు పేర్కొంటున్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సిఐ లతీఫ్

**తొగుట ఆగస్టు13( ప్రజా జ్యోతి ):** తొగుట మండలంలోనిప్రభుత్వ జూనియర్ కాలేజ్ రాంపూర్ నందు కళాశాల విద్యార్థి, విద్యార్థినీలకు కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞలో భాగంగా డ్రగ్స్ మరియు గంజాయి అమ్మకం,కొనుగోలు,అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేయాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ డ్రగ్స్ మాదక ద్రవ్యాలు అనేవి ప్రస్తుతం ప్రతి గ్రామ గ్రామానికి చేరి పోయినాయని తెలిపారు. గ్రామాలలో తల్లితండ్రులు ముసలి వారు కల్తీ కల్లు తాగటం వలన కలిగే నష్టాలు గురించి చెప్పటం జరిగిందని చెప్పారు. అపరిచితులు ఇచ్చే తినుబండారాలు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోకూడదని తెలిపారు. ఏదైనా డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం అందించడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1908 కాల్ చేయాలని కోరారు. అత్యవసరమైన, ఆపద పరిస్థితిలో 112 కి కాల్ చేయాలన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ తొగుట రవికాంతరావు భవిష్యత్తులో మీరు చదువుకునే ప్రదేశాలలో,పని చేసే ప్రదేశాలలో ఎటువంటి డ్రగ్స్ మరియు ఎలాంటి దురలవాట్లకు లోనూ కాకూడదని తెలిపారు. సైబర్ నేరాల గురించి, పోక్సో చట్టాలు మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర



అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఉన్నత చదువులు చదివి కన్న తల్లిదండ్రులకు బోధించిన ఉపాధ్యాయులకు తమ ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపినారు. రాంపూర్ గ్రామంలోని వివిధ కిరాణా దుకాణాలలో డ్రగ్స్ మరియు మాదక ద్రవ్యాలు,గుట్కా వంటి నిషేధిత అమ్మకాలను తనిఖీ చేసి అమ్మకుండా వారిని హెచ్చరించి అమ్మితే చట్టరీత్య తగు చర్య తీసుకుంటామని తెలిపినారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణ కళాశాల లెక్చరర్స్, ఏఎస్ఐ రాంరెడ్డి , హెడ్ కానిస్టేబుల్, అనిల్ కుమార్, మల్లేశం , మహిళా కానిస్టేబుల్ ఉమ, కానిస్టేబుళ్లు రాజిరెడ్డి, భరత్,యాదగిరి, సంతోష్, రమేశ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో మరోసారి సత్తా చాటిన విద్యార్థులు

బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఆరుగురు ఎంపిక

**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 13** చిన్నకోడూరు, ఆగస్టు 13: మండల పరిధిలోని రామంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరోసారి సత్తా చాటి రాష్ట్ర బేస్బాల్ పోటీలకు ఆరుగురు ఎంపికయ్యారు. ఈనెల 12న జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్గల్ మండలం నెంటూరులో జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బాలుర విభాగంలో అన్వేష్, అవినాష్, చరణ్ బాలికల విభాగంలో బ్లెస్సి, శృతి, ప్రీతిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి




రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రామిని భాస్కర్, ఉపాధ్యాయులు పిఇటి సంతోషిని, అభినంది విద్యార్థులను అభినందించారు

## ప్రతి ఇంటిమీద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేద్దాం

దేశభక్తిని చాటుదాం: రామకోటి రామరాజు

జాతీయ జెండాల ఆవిష్కరణ మహోత్సవం

భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మనదేశం

79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపైన రామకోటి సంస్థ



**గజ్వేల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఆగస్టు 15న ప్రతి ఒక్కరూ జాతీయ జెండాలను ఎగరవేయాలని బుధవారం నాడు జాతీయ జెండాలను ఆవిష్కరించి పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముచ్చటైనా మన మూడు రంగుల జెండాను మన ఇంటి పై ఎగరవేసి ప్రతి ఒక్కరూ దేశ భక్తిని చాటాన్నారు. ప్రతి వ్యక్తిలోనూ దేశభక్తి ఉప్పొంగాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మనదేశం అన్నారు. సర్వ మతాలకు మన భారతదేశం పుట్టినిల్లు అన్నారు. స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తి కోసం ప్రతి ఒక్కరం జెండా ఎగరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కనకాచారి, రాజ్ కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలు





**చేర్యాల ఆగస్టు13 (ప్రజాజ్యోతి) :**చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయ అష్టమ వార్షికోత్సవ వేడుకలను శబరిగిరీష సేవా సమితి సభ్యులు ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా తెల్లవారు ఝామునుండే స్వామి వారి మూల విరాటుకు నెయ్యి, పంచామృతాభిషేకం నిర్వహించి, స్వామి వారికి ఎంతో వైభోపేతంగా మహా పంచామృత అభిషేకాలతో పాటు గణపతి హెూమం, విశేషపుష్పాలంకరణ చేసి పూజలు నిర్వహించి లక్ష పుష్పార్చన,మహా మంగళహారతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు గుప్త మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించగా అందరిని అలరించాయి. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదలతో పాటు అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.

# మైసమ్మ పోతుల మూలంగా ఇబ్బందులు

మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట ఆగస్టు13 (ప్రజా జ్యోతి ):** మైసమ్మ దేవత పేరు మీద విడిచిన దున్నపోతుల మూలంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. మైసమ్మ పోతు దాడి లో గాయపడ్డ లింగపూర్ కు చెందిన బి ఆర్ ఎస్ యువ నాయకుడు జీడిపల్లి యాదగిరి ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాలుగా మైసమ్మ పోతుల దాడి మూలంగా చాలా మందికి గాయాలయ్యాయని తెలిపారు. ఇటీవల మంతూర్ కు చెందిన గొర్రె తిరుపతి రెడ్డికి, వెంకట్రావుపేట శేఖర్, కిష్టయ్య, యాదగిరి తదితరులకు తీవ్ర గాయాలయ్యాయని ఆయన తెలిపారు. మైసమ్మ అమ్మవారి పేరున దున్నపోతులను విడిచి పెట్టిన వారు నేడు ఇలాంటి ప్రమాద సందర్భంలో తమవి కావని అంటున్నారని తెలిపారు. మంతూర్ గ్రామస్తులు ఒక దున్నపోతు ను పట్టుకొని కట్టేయడం జరిగిందన్నారు..ఇప్పటికైనా మొక్కు ఉన్నవారు పండుగ చేసుకోవాలని కోరారు. దున్నపోతుల మూలంగా బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారని, వాహన దారుల వెంట కూడా పడుతున్నాయిని ఆవేదన వ్యక్తం చేశారు. దున్నపోతుల మూలంగా ఇబ్బందులు ఎదురవుతున్నందున వాటి స్థానంలో మేక పోతులను మొక్కుకోవాలని ఆయన కోరారు..పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు తగరం అశోక్, నాయకులు బిక్కనూరి శ్రీశైలం, సంతోష్, బండారు స్వామీగౌడ్, జీడిపల్లి స్వామి, రాంబాబు తదితరులు ఉన్నారు.




**నంగునూరు ( ప్రజా జ్యోతి )** వెంకటాపూర్ గ్రామంలో పాలమాకుల పిఏసిఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి తల్లి ఎల్లంకి లక్ష్మి మంగళవారం రోజు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బుధవారం రోజు ఉదయం మహిపాల్ రెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పి, ఎల్లంకి లక్ష్మీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈపరామర్శ కార్యక్రమం మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, దువ్వల మల్లయ్య, రాగుల సారయ్య, కొల రమేష్ గౌడ్, లింగం గౌడ్, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు

# విద్యార్థుల అవసరాలు తీర్చి దాతలైన ఉపాధ్యాయులు



-ఎంఇఒ యాదవ రెడ్డి చిన్నకోడూరు, ప్రజాజ్యోతి ఆగస్టు 13 విద్యార్థుల అవసరాలను గుర్తించి ఉపాధ్యాయులే వాటిని సమకూర్చి దాతలుగా నిలువడమే గొప్ప విషయమని మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని రామంచ మదిర దాసరివాడ ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ లు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన దాసరివాడ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వేణు ఉపాధ్యాయురాలు మాధవి బాలస్వామిలు తమ సొంత డబ్బులతో విద్యార్థులకు చేయుతనందించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న చేయూతను సద్విని యోగం చేసుకోవాలన్నారు. నోడల్ అధికారి తిరుపతి మాట్లాడుతూ విద్య ఒక్కటే మనిషిని ఉన్నత స్థానానికి చేరుస్తుందన్నారు .ప్రతి ఒక్కరూ ప్రతిరోజు పాఠశాలకు వచ్చి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. పేద విద్యార్థుల అవసరాలు తీర్చిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ చైర్మన్ రాజవ్వ, ఉపాధ్యాయులు పద్మారెడ్డి, దేవదాసు, బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి శేఖరానందచారి , గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహంకాళి,పోచమ్మ బండ్లబోనాల పండుగకు ముహూర్తం ఖరారు



**చేర్యాల ఆగస్టు13(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణ కేంద్రంలో సంప్రదాయంగా వస్తున్న ఆచారాన్ని అనుసరించి ప్రతి శ్రావణమాసంలో నిర్వహించే మహంకాళి,పోచమ్మ బండ్లబోనాల జాతరను విజయవంతం చేయాలని మహంకాళి దేవాలయం చైర్మన్ గుళ్ళపల్లి తిరుమల కాంతికృష్ణ ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 15 వ తేదీ శుక్రవారం రోజున మహంకాళి బోనాలు,బండ్లు తిరుగుడు ఉత్సవం, 17 ఆదివారం పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, రైతులు, కులసంఘాలు సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. సమావేశ అనంతరం చేర్యాల మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ జిల్లా అదనపు కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ కలిసి ఉత్సవాలలో భక్తులకు ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కులసంఘాలపెద్దలు, గ్రామప్రముఖులు, రైతులు పాల్గొన్నారు.

# కరెంటు కష్టాలతో సతమతమవుతున్న రైతులు

నంగునూరు, ( ప్రజా జ్యోతి )




సిద్దిపేట జిల్లా నంగునూరు మండల లో కరెంట్ కష్టాలతో సతమతమవుతున్న రైతులు 15 రోజుల వ్యవధిలో రెండు ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోయిన సంఘటన నంగునూరు మండలం గట్ల మల్యాల మధిర గ్రామం సీతారాం పల్లిలో జరిగింది. రైతులు మాట్లాడుతూ నాణ్యమైన కరెంటు ఇవ్వక ,విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కరెంటుతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వ్యవసాయమే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. తెలంగాణ రాకముందు కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం. పగలు, రాత్రి తేడా లేకుండా పొలాల వద్ద కరెంట్ కోసం పడిగాపులు కాసినం. తెలంగాణ ఏర్పడి బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక నాటి ముఖ్యమంత్రి కెసీఆర్ కరెంట్ కష్టాలు తీర్చారని నంగునూరు మండలం గట్లమల్యాల (సీతారంపల్లి) గ్రామ రైతులు అన్నారు. మళ్లీ ఇప్పుడు15 రోజులలో రెండు ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడం పట్ల రైతులు తీవ్ర అవేదేన వ్యక్తం చేస్తున్నారు కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ ఇవ్వడంతో రెండు పంటలు సాఫీగా సాగు చేసుకున్నాం. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే కరెంట్ కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి. దీంతో బోరు బావుల వద్ద వేసిన నాట్లు ఎలా నీళ్లు పెట్టాలో ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది.కావున విద్యుత్ అధికారులు ఇలాంటి పరిస్థితులు మళ్లి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు

# విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం.!?

ప్రజల,మూగజీవాల ప్రాణాలతో చెలగాటం





**నంగునూరు( ప్రజా జ్యోతి)** ముంద్రాయి నుంచి సిద్దిపేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా ఉన్నది. రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్తో రాత్రివేళ రోడ్డు గుండా వెళ్లే వాహనదారులకు ప్రమాదం పొంచి ఉన్నది.విద్యుత్ స్తంభానికి బిగించిన ట్రాన్స్ఫార్మర్ సంబంధించిన ఎర్త్ రార్డ్స్ కు ఏటువంటి జాలి లేకుండా ఉండడం తో జనావాసులకు, పశువులకు సైతం ప్రమాదం పొంచి ఉన్నదని గ్రామస్తులు, ప్రయాణికులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు

# గ్రామ పనుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని పంచాయతీ కార్యదర్శుల ఆవేదన

**నంగునూరు (ప్రజా జ్యోతి )** గ్రామ పంచాయతీలు, మండల జిల్లా పరిషత్‌ల పాలకవర్గాల పదవీకాలం ముగియడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులను నిలిపి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్థానిక సంస్థలకు నిధులు ఇచ్చే పరిస్థితిలో లేకపోవడంతో గడిచిన 15 నెలలుగా పల్లెల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది జిల్లా,మండల,పరిషత్ కార్యాలయాల నిర్వహణ కష్టతరంగా మారింది. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేసి మరి అత్యవసర పనులు చేయిస్తున్నారు. 2024 ఫిబ్రవరితో గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాల పదవీ కాలం పూర్తయ్యింది. వెంటనే ఎన్నికల నిర్వహణ చేపట్టాల్సి ఉండగా కొత్తగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక అధికారుల పాలన పెట్టింది. ఏడాదిన్నర కావస్తున్నా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఎలాంటి అడుగులు పడటం లేదు. ఇక మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల కాల పరిమితి కూడా 2024 జులై 5వ తేదీతో ముగిసింది. దీంతో పరిషత్ ఎన్నికల నిర్వహణ లేకపోవడంతో వాటలోనూ ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. ఆర్థిక సంఘం నిధుల ఖర్చు ఇలా... స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాల జనాభాను బట్టి ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తుంది. కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్రం ఇచ్చే గ్రాంట్‌ని అందులో కలిపి ఇవ్వాలనే నిబంధన ఉంది. అయితే పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధుల విడుదలని నిలిపి వేసింది. కేంద్రం నుంచి జిల్లాకు వచ్చే మొత్తం నిధుల్లో 5 శాతం జిల్లా పరిషత్‌కు, 10 శాతం మండల పరిషత్‌లకు, 85 శాతం గ్రామ పంచాయతీలకు కేటాయిస్తారు. దీంతో ఆయా పాలక వర్గాల్లోని ప్రజాప్రతినిధులు వారి పరిధిలో అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండేది. ఆ వచ్చిన నిధుల్లోనే 6 శాతం కార్యాలయాల నిర్వహణకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పంచాయతీల్లో విద్యుత్, నెట్ బిల్లులు, వాహనాల అద్దె చెల్లింపు, ఇతర ఖర్చులకు




వినియోగించేవారు. కేంద్రం నిధులు నిలిపివేయడంతో ఇప్పుడు ఈ చెల్లింపులన్నీ నిలిచిపోయాయి. అప్పుల్లో కార్యదర్శులు.. వర్షాకాలంలో గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనడానికి కూడా డబ్బులు లేవు. ప్రతీ నెల విద్యుత్ బిల్లులు, ట్రాక్టర్ ఈఎంఐలు, పారిశుధ్య కార్మికులకు వేతనాలు, వీధి దీపాల నిర్వహణ తదితర పనుల కోసం అప్పులు చేయాల్సి వచ్చిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు వస్తాయనే ఆశతో కార్యదర్శులు అప్పులు తీసుకువచ్చి మరీ పనులు చేయిస్తున్నారు. సకాలంలో బిల్లులు మంజూరు కాకపోవడంతో ఇటు బిల్లులు రాక అటు వడ్డీలు పెరిగి అప్పుల పాలవుతున్నారు. మండల పరిషత్తులకు సంబంధించి రెండేళ్ల నుంచి ఎంపీడీవోల వాహనాలకు అద్దె చెల్లింపులు, ఇంటర్నెట్ బిల్లులు, విద్యుత్ బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లా పరిషత్‌లో నిల్వ ఉన్న ఫండ్ నుంచి కార్యాలయం నిర్వహణ కొనసాగిస్తుండగా రానున్న రోజుల్లో అది కూడా ప్రశ్నార్థకంగా మారనుంది. ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యేలా చొరవ చూపి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ




**చేర్యాల ఆగస్టు 13(ప్రజాజ్యోతి):**నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నవీన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా పై అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్,గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నియంత్రణ గురించి పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మన చుట్టుపక్కల వారు మన పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని తెలిపారు, ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు. సరదా గురించి తీసుకుంటే డ్రగ్స్ ఒక వ్యసనంగా మారి జీవితాన్ని నాశనం చేస్తుందని తెలిపారు.డ్రగ్స్ బారిన పడి ఎంతో మంది జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. మీకు తెలిసిన వారు మీ చుట్టుపక్కల మీ గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న అమ్మినా సేవించిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1908, లేదా డయల్ 100 కాల్ చేసి తెలుపాలని సూచించారు.డ్రగ్స్, గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని తెలిపారు. నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకము, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- రామకోటి రామరాజు



**గజ్వేల్ ఆగస్టు 13 ప్రజా జ్యోతి** తెలుగు రాష్ట్రాల్లో 3రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బంగాలఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల తెలుగు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నందున అందరు. జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరం ఐతే తప్ప బయటకు రావొద్దన్నారు. వాగులు,కాలువలు, నదులు రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లారాదు, గ్రామాధికారులు ప్రజలను అప్రమత్తం చెయ్యాలి, నీరు అత్యధికంగా ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లరాదన్నారు. రహదారులు, రోడ్లు దాటరాదు, కరెంటు స్తంభాలు ముట్టుకోరాదన్నారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం బైక్ ర్యాలీ

**చేర్యాల, ఆగస్టు13(ప్రజాజ్యోతి):** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్ష పార్టీల జేఏసీ మరియు అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో రేపు చేర్యాల మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించబడుతుందని జేఏసీ చైర్మన్ వకుళబరణం నర్సయ్య పంతులు ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 8 గంటలకు చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుందని,ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, మేధావులు, విద్యావంతులు పాల్గొంటారని జేఏసీ చైర్మన్ వకుళాభరణం నర్సయ్య పంతులు తెలిపారు.రెవెన్యూ డివిజన్ ఆకాంక్షించే వారు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్, బిజెపి, సీపీఎం, టీటీడీపీ, టీ ఎంఆర్పీఎస్, ప్రజాసంఘాలు ఈ ర్యాలీకి మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. నేటి పోరాటం భవిష్యత్ తరాల కోసమని, పోరాడితే రెవెన్యూ డివిజన్ రావడం ఖాయమని తెలిపారు.

## దిశా రిపోర్టర్ పరామర్శించిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు, ( ప్రజా జ్యోతి)** దిశ రిపోర్టర్ న్యాలమడుగు శ్రీధర్ రెడ్డి తల్లి న్యాలమడుగు లక్ష్మి చిన్నకోడూరు మండలం ఓబులాపూర్ గ్రామం గత. ఐదు రోజుల క్రితం ఆగస్టు 8 తేదీ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ పరామర్శ కార్యక్రమంలో గోవిందారం రవి, అనిల్, పాల్గొన్నారు .

# భారీ వర్షాలు..పైలం పశువులు

**- పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

**- పశువైద్యాధికారి శ్వేత**

**జగదేవపూర్: ఆగష్టు 13(ప్రజాజ్యోతి)** భారీ తుపానులు వరదలు సంభవించినప్పుడు రైతులు తమ ప్రాణాలను ఆస్తులను కాపాడుకునే ప్రయత్నంలో పశువుల అలాగే వదిలి వేరే ప్రాంతాలకు వెళ్ళిపోతారు. ఈ సమయంలో అవి వరద నీరు వల్ల ఎటు వెళ్లలేని స్థితిలో ప్రాణాలు కోల్పోతాయి. ఎత్తైన ప్రదేశాలకు వెళ్లిపోయిన కొన్ని పశువులు విషపూరితమైన పాములు ఇతర కీటకాల బారిన పడి మరణిస్తుంటాయి. అందుకే వరదల సమయంలో పశువుల సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పశువైద్యాధికారి శ్వేత వివరించారు. పశువుల జాగ్రత్తలు... - వరదల సమయంలో పశువులను పాకలో కట్టకుండా వదిలివేయాలి.- దీనివల్ల వరద నీరు పెరిగినప్పటికీ పశువులు చనిపోకుండా తప్పించుకునే అవకాశం ఉంటుంది. - వరద ముప్పునకు గురయ్యే ప్రాంతాల్లో పశువులు ఉంటే వాటిని ముందే సురక్షిత ప్రాంతాల కు తరలించాలి. - వరదల తర్వాత నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఈగలు పెరిగి పశువుల్లో వ్యాధులు వ్యాప్తికి కారణమవుతాయి.- నీరు నిల్వ లేకుండా చూడడంతో పాటు దోమలు ఈగలు నిర్మూలనకు కృషి చేయాలి. వరదల్లో చనిపోయిన పశువులు వరద నీటిలో ఉంటే కుళ్ళిపోయి నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంటుంది.- దీనివల్ల మనసులు పశువులకు రోగాలు వచ్చే అవకాశం ఉంది. అందుకే కాల్చేయాలి. - వరదల తర్వాత వెటర్నరీ వైద్యుల సూచన మేరకు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి.- మరదల సమయంలో పశువుల మేతలు పొలాలు అన్ని నీటి ముప్పునకు గురవుతాయి. కాబట్టి ముందు జాగ్రత్తగా అవకాశం ఉంటే ప్రతి రైతు కొంత ఎండు మేతను దాణాలు పశువుల పాకల అటకల మీద నిల్వ ఉంచుకోవడం చాలా అవసరం.- వరదలు తీవ్రంగా లేనప్పుడు ఈ పశువుల పాకలు మునగకుండా ఉంటే ఎండు గడ్డి దాణా పశువులకు మేతగా ఉపయోగపడుతుంది.- రైతులు తమ




పశువులకు బీమా చేయించుకుంటే వరదల్లో దురదృష్టవశాత్తు పశువులు ప్రాణాలు కోల్పోయిన కొంత బీమా సొమ్ము పాడి రైతులకు అంది నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చు. తుఫాను సమయంలో... తుఫానుల వల్ల పాకలు కొట్టాలు పడిపోతాయి. దీనివల్ల పశువులు గాయాల బారిన పడి చనిపోయే అవకాశం ఉంది. తుఫానుల వల్ల కురిసే వర్షాలతో పశువుల మీద తడిసిపోయి నిరుపయోగం అవుతుంది. నీటి కాలుష్యం ఉంటుంది. బాహ్య పరంగా జీవుల బెడద వల్ల పశువుల వ్యాధి నిరోధక శక్తి తగ్గి గొంతువాపు జబ్బ వాపు దొమ్మరోగం మొదలైన అంటూ వ్యాధులు ప్రభావం అవకాశం ఉంటుంది. తుపానుల వల్ల గాయాలైన పశువులకు వెంటనే చికిత్స చేయించాలి. తుఫాను తీవ్రత తగ్గిన తర్వాత పశువులకు కావలసిన మేత నీరు సమృద్ధిగా అందించాలి. వ్యాధుల తీవ్రతను అరికట్టడానికి పశువులకు టీకాలు వేయించాలి. చనిపోయిన పశువులను కాల్చివేయాలి. బాహ్య పరన్న జీవుల నిర్మూలన కొరకు క్రిమి సంహారక మందులు వాడాలి. నీటి కాలుష్యం ఉంటుంది. కాబట్టి పశువులకు ఇచ్చే నీటిని వెటర్నరీ డాక్టర్ సలహాలతో శుభ్రపరచి ఇవ్వాలి. తరచు తుపాను ప్రాంతాల్లో పశువుల పాకలను తేలిక పాటి ఆకులు కొబ్బరి మట్టలు మొదలైన వాటితో వేసుకుంటే మంచిది. గాలి తీవ్రతకు పాక కూలిన పశువులకు గాయాలు కావు.

# మాటలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం



**బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ**

**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 13** రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్టు చరిత్రలో లేదని టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండల కేంద్రంలోని రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు క్యూ లైన్ లో చెప్పులు పెట్టినప్పటికీ సరిపడా యూరియా అందడం లేదని తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు సరిపడా ఎరువులు విత్తనాలు విద్యుత్ కొరత లేదన్నారు ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా పట్టించుకోవడంలో విఫలం అయినట్లు మండిపడ్డారు ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాకుండ రైతులను ప్రజలను మభ్యపెడుతుందన్నారు .రైతులకు సరిపడా యూరియా అందించకపోతే ధర్నాలు రాస్తారోకాలు చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్లిబోల్లి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్, మాజీ %వీూజ% ల అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఉమేష్ చంద్ర, జంగిటి శ్రీనివాస్ ఎల్లయ్య,పోచయ్య రాజశేఖర్ రెడ్డి ఆనంద్ బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు రైతులు, ప్రజలు పాల్గొన్నారు

# బుడబుక్కల కులానికి చెందిన వ్యక్తులుగా చలామణి

**కుల ధ్రువీకరణ పత్రాలతో ఉద్యోగాలు**

**వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు**

**బుడబుక్కల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆవుల మహేష్**

ప్రజా జ్యోతి వర్గల్ ఆగస్టు 13: గజ్వేల్ పట్టణంలో గత కొద్ది సంవత్సరాలనుండి బుడబుక్కల కులానికి సంబంధించిన చెందినట్లుగా చెలామణి అవుతూ బుడబుక్కల కుల ధృవీకరణ పత్రాలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర బుడబుక్కల సంక్షేమ సంఘం రాష్ట్ర ఆవుల మహేష్ ఆరోపించారు. పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన గుజ్జేటి అశోక్ కుమార్, గుజ్జేటి సరళ, గజ్వేల్ పట్టణంలోనీ అయ్యప్ప నగర్ చెందిన గుజ్జేటి సాయి కిరణ్, గుజ్జేటి స్వాతి, గుజ్జేటి సబిత, అనే వ్యక్తులు ధృవీకరణ పత్రాలు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారని. బుడబుక్కల కులం 1921,1931, 1941 సం!! లో షెడ్యూల్ కులములో ఉండేదని సరిగా గుర్తింపు లేకపోవడం వలన మా సర్టిఫికేట్స్ తీసుకుంటునారు. ఆనాటి నుండి మేము పందుల పెంపకం, పాముల ఆడించడం ద్వారా చిత్తు కాగితాలు ఆడించడం ద్వారా జీవనం కొనసాగిస్తున్నామని ప్రస్తుతం బిచ్చం అడుక్కొని బ్రతుకుతున్నామాని. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలోని కొందరు వ్యక్తులు గుజ్జేటి సాయి కిరణ్, గుజ్జేటి స్వాతి, గుజ్జేటి సబిత నివసించే అయ్యనగర్ లో ఎంక్వైరీ చేస్తే వీరు బుడబుక్కల కులస్థులు అని చెపుతున్నారు. వీరికి హైదరాబాద్ కి చెందిన ఒకప్పుడు షెడ్యుల్ కులాల్లో గుర్తింపు ఉన్న సున్నా, ఎల్లమ్మల, బుడబుక్, అనే చిన్న చిన్న కులాల సహాయం తో అడ్డ దారిన ఏర్పాటు చేయబడిన బుడబుక్కల కులం రాష్ట్ర సంఘం వారి సహకారాలతో ఈ సర్టిఫికెట్స్ తీసుకుంటున్నారానీ ఆరోపించారు. వారు తమది బుడబుక్కల కులమనే చెప్పి సమాజంలో చెప్పుకుంటున్నారు. ఈ వ్యవహారం బోనకుర్తి చంద్ర శేఖర్ మరియు బోనకుర్తి సురేష్ అనే వారి సహాయం తో సంబంధాలు ఏర్పరచుకొని బుడబుక్కలుగా చాలామణి అవుతున్నారనీ. బుడబుక్కల కులం రాష్ట్ర సంఘం నాయకుల్ని బుడబుక్కల సంఘం రాష్ట్ర సభ్య అడుగగా వారు అయ్యప్ప నగర్ లో ఉన్నవారు కూడా బుడబుక్కల కులంగా చెప్తున్నారు. బుడబుక్కల కులాన్ని గతం లో ఎస్సీ ఎస్టీలుగా గుర్తించాలని అనేక సార్లు బోనకుర్తి చంద్ర శేఖర్ గారు %ూు% చేర్చాలని ప్రభుత్వానికి నివేదించారానీ అప్పటి నుండి మాకు ఎలాంటి ఫలాలు అందక పోవడం వలన మేము దళిత జాబితాల్లో చేరాల్సిన అర్హత ఉన్నది. కానీ పైన విరిచిన బుడబుక్కల సర్టిఫికెట్స్ తీసుకున్న వ్యక్తుల తండ్రి రామచంద్రం నీ సంప్రదిస్తే వారు బుడబుక్కల కులంగా చెపుతున్నారు. తమదే బుడబుక్కల కులం అని వారి మేమే నిజమైన వారి మని చెప్తున్నారు. కావున. ఈ బుడబుక్కల ధృవీకరణ పత్రాలపై తెలంగాణ రాష్ట్ర బుడబుక్కల సంక్షేమ సంఘం వారి అభ్యర్థన మేరకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్, గజ్వేల్ రెవెన్యూ డివిజనల్, తహసీదార్లకి ధరకాస్తు చేయగా రెవెన్యూ డివిజనల్ అధికారి గజ్వేల్ తహసీల్దార్ గారికి ఎంక్వైరీ ఉత్తర్వువు జారీచేశారు.ఇట్టి విషయమై మోసపూరితమైన కుల దృవీకరణ పత్రాలు తీసుకున్న విషయమై వారం క్రితం గజ్వేల్ పోలిస్టేషన్, గజ్వేల్ ఏ సి.పి. గారికి ప్రజావాణి ద్వారా పిర్యాదు చేశామని. వీరి పైన తక్షణమే చట్టరీత్యా చర్యలు చర్యలు తీసుకొని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు